
కొడంగల్ : రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి


పరిగి : రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి


వికారాబాద్: రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆనంద్

# బీఆర్ఎస్ పాలనలో తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు

- దశాబ్ది ఉత్సవాల ముగింపులో పాల్గొన్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు
- దవాఖానల్లో రోగులకు పండ్లు పంపిణీ
- వికారాబాద్‌లో జాతీయజెండాను ఆవిష్కరించిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్, పాల్గొన్న పరిగి మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి


బొంరాస్‌పేట: రేగడిమైలారంలో బీఆర్ఎస్ జెండాను ఎగురవేస్తున్న నాయకులు

కొడంగల్ జూన్ 3: బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఎట్లుండే.. ఇప్పటి కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఏవిధంగా మారిందో ప్రజలు గుర్తిం చాలని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా స్థానిక ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 14 సంవత్సరాలు నిరంతర పోరాటంతో ఎందరో ఆత్మబలిదానాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ అన్నింటా ప్రగతిపథంలో నడిపించి ప్రపంచపటంలో తెలంగాణకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని ఎన్నో అద్భుత పథకాలను అమలు చేసి సంక్షేమానికి స్వర్ణయుగాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి తెలంగాణ ప్రజలు అష్టకష్టాలను ఎదుర్కొంటున్నారన్నారు. అధికారాన్ని దక్కించుకునేం దుకు కాంగ్రెస్ అమలు సాధ్యంకాని హామీలిచ్చిందన్నారు. ఆరు నెలల కాలం పూర్తైయినా ఆరు గ్యారెంటీలను అమలు పరచలేకపోయిందన్నారు. ఈనెల 4వ తేదీతో కోడ్ ముగియనుందని, ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేకుంటే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. పోలీసులు అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారని, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై అనవసరంగా కేసు లు బనాయించి ఇబ్బంది పాలు చేస్తున్నట్లు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మధు యాదవ్, నారాయణపేట జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ శ్యాసం రామకృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ నారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ భీములు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, పార్టీ నేతలు చాంద్‌పాషా, కోట్ల యాదగిరి, సలీం, నరేశ్, రఘుపతిరెడ్డి, ముక్తార్, మైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

**వికారాబాద్ :** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల చివరి రోజు సందర్భంగా సోమవారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆనంద్, పరిగి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డితో కలిసి జెండావిష్కరణ చేశారు. అనంతరం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు అనంత్‌రెడ్డి, గోపాల్, కిరణ్‌పటేల్, పార్టీ మండల అధ్యక్షుడు కమాల్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**పరిగి:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ముగింపు రోజు సోమవారం పరిగిలోని సర్కారు దవాఖానలో రోగులకు, బాలసదనంలో చిన్నారులకు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి పండ్లు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు ఉత్సవాల ముగింపు రోజు మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి పండ్లు పంపిణీ చేపట్టారు.


వికారాబాద్: బీఆర్ఎస్ కార్యాలయంలో జెండావిష్కరణ అనంతరం మాజీ ఎమ్మెల్యేలు ఆనంద్, మహేశ్‌రెడ్డి

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, ఎంపీపీ కరణం అరవిందరావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, కౌన్సిలర్లు నాగేశ్వర్, రవీంద్ర, ఎదిరె క్రిష్ణ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎస్.భాస్కర్, బీఆర్ఎస్ నాయకులు బి.రవికుమార్, అన్వర్‌హుస్సేన్, తాహెర్‌అలీ, అబ్దుల్ బషీర్, హాజీ అమిరొద్దీన్, రాజు, రవి పాల్గొన్నారు.

**బొంరాస్‌పేట:** తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండలంలోని రేగడిమైలారంలో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ జగదీశ్వరయ్య, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్యామలయ్యగౌడ్, గోవింద్‌రెడ్డి తదితరులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్ని వర్గాలను ఏకం చేసి శాంతియుతంగా పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించారన్నారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిందని అన్నారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సదస్సును విజయవంతం చేయాలి


సదస్సు కరపత్రాలు విడుదల చేస్తున్న వెంకటయ్య

పరిగి, జూన్ 3: గ్రామీణ ఉపాధిహామీ చట్టం అమలు, సవాళ్లు అనే అంశంపై ఈనెల 10న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి సదస్సును విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటయ్య కోరారు. రాష్ట్ర స్థాయి సదస్సుకు సంబంధించిన కరపత్రాలు సోమవారం పరిగిలో ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర స్థాయి సదస్సు జరుగుతుందని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాల వల్ల ఉపాధిహామీ కూలీలకు, వ్యవసాయ కార్మికులకు, రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి, సమస్యల పరిష్కారానికి ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.డి.హబీబ్, సత్యయ్య, రఘురామ్, ప్రభు, మాణిక్యం, వెంకటేశ్, చంద్రయ్య పాల్గొన్నారు.

## అడ్మిషన్ల కోసం ఇంటింటి ప్రచారం


కళాశాల ప్రత్యేకతలను వివరిస్తున్న కళాశాల బృందం

దోమ, జూన్ 3 : క్రమ శిక్షణతో కూడిన ఉచిత విద్యను పదో తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ మంజుల అన్నారు. దోమ మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2024-2025 విద్యా సంవత్సరానికి ఇంటర్ విద్య కోసం తెలుగు, ఇంగ్లిష్ మీడియాల్లో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల బృందం మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో సోమవారం ఉపాధ్యాయులు ఇంటింటి ప్రచారం నిర్వహించి పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థుల వివరాలను సేకరించి, వారి తల్లిదండ్రులకు కళాశాలలో కల్పిస్తున్న సౌకర్యాలు, విద్యాబోధన ప్రత్యేకత వివరాలను వారు వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు పాఠ్యపుస్తకాలు, ప్రయోగశాల సౌకర్యాలు, స్టడీ అవర్స్, విశాలమైన ఆట స్థలంతో పాటుగా ఎప్‌సెట్, నీట్ వంటి పోటీ పరీక్షలకు శిక్షణను ఇవ్వనున్నట్లు ఆమె పేర్కొన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులకు స్కాలర్ షిప్ సౌకర్యం ఉందని తెలుపుతూ మండల పరిధిలోని వివిధ గ్రామాల పేద విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీధర్, రాధ, శ్రీవిద్య, రాములు, లక్ష్మయ్య, సువర్ణ, కళాశాల పూర్వ విద్యార్థులు, పదో తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్‌వోసీలు అందజేత



కొడంగల్, జూన్ 3: కొడంగల్, కోస్గి మున్సిపల్ పరిధిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న బాధితులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన ఎల్‌వోసీ పత్రాలను కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతి రెడ్డి సోమవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులకు మెరుగైన వైద్య సేవలను పొందేందుకు గాను బుల్కాపూర్ గ్రామానికి చెందిన అనిశమ్మకు రూ.2.80లక్షలు, కోస్గి మున్సిపల్ పరిధిలోని ఇమ్రాన్‌కు రూ. లక్షా15వేలు, కొత్తపల్లి మండల పరిధిలోని నిడిజింత గ్రామానికి చెందిన భీంరెడ్డికి రూ.లక్షా 30వేల ఎల్‌వోసీ పత్రాలను అందజేశారు.

## విలేకరి కుటుంబాన్ని ఆదుకుంటాం

బొంరాస్‌పేట, జూన్ 3 : గత నెలలో మృతి చెందిన బొంరాస్‌పేట మండల ఈనాడు విలేకరి వెంకటయ్య కుటుంబాన్ని ఆదుకుంటామని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం బొంరాస్‌పేటలో ఆయన వెంకటయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని వెంకటయ్య మృతి బాధాకరమన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి కుటుంబానికి ఆర్థిక సాయం అందేలా చూస్తామన్నారు. అనంతరం మెట్లకుంటలో మృతి చెందిన పార్టీ కార్యకర్త కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోట్ల యాదగిరి, మాజీ వైస్ ఎంపీపీ నారాయణరెడ్డి, ఎంపీటీసీ తిరుపతయ్య పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

వికారాబాద్, జూన్ 3 : పత్తి కొనుగోలు రైతుల వివరాలు రిజిస్టర్‌లో నమోదు చేయాలని మోమిన్‌పేట వ్యవసాయాధికారి భూపతి జయశంకర్ అన్నారు. సోమవారం మోమిన్‌పేట మండల రైతు వేదికలో వ్యవసాయ శాఖ, పోలీసు శాఖ సంయుక్తంగా మండల డీలర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి భూపతి జయశంకర్ మాట్లాడుతూ డీలర్లు అందరూ కచ్చితంగా స్టాక్ రిజిస్టరు, బిల్ బుక్కులు, స్టాకు బోర్డు పెట్టి ప్రతిరోజూ అప్డేట్ చేయాలని సూచించారు.

ముఖ్యంగా పత్తి విత్తనాలు కొనుగోలు చేసిన రైతుల రిజిస్టర్‌ను రాసేటప్పుడు ప్రతి రైతు ఫోన్ నంబర్ తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. ఆ ఫోన్ నంబర్ల సాయంతో వ్యవసాయ అధికారులు రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి విత్తనాలు ఏ రేటుకు తీసుకున్నారు ? పంట ఎలా ఉన్నదో తదితర వివరాలను రైతుల వద్దనుండి సమాచారం సేకరిస్తారని తెలిపారు. రైతులు బిల్లులు లేకుండా విత్తనాలు కొనుగోలు చేయవద్దని సూచించారు. ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లైసెన్సులు లేకుండా రాత్రి వేళల గ్రామాల్లో సంచరించి నకిలీ విత్తనాలు అమ్మరాదని, అటువంటి వ్యక్తులు గ్రామాల్లో తారసపడితే తక్షణమే సమీప వ్యవసాయ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో మోమిన్‌పేట వ్యవసాయ విస్తరణ అధికారి పెంటయ్య పాల్గొన్నారు.


తుంకిమెట్లలోని ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఎస్సై, ఏవో

**బొంరాస్‌పేట:** రైతులకు నకిలీ విత్తనాలు, గడువు తీరిన మందులు అమ్మితే డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై అబ్దుల్ రవూఫ్ హెచ్చరించారు. సోమవారం బొంరాస్‌పేట, తుంకి మెట్ల తదితర గ్రామాల్లోని ఫర్టిలైజర్ దుకాణాలను ఏవో అనురాధతో కలిసి ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందజేయాలని, తప్పక వాటికి రసీదులు అందించాలని సూచించారు. రైతులు కూడా ఎరువులు, విత్తనాలు కొన్న తరువాత వాటికి రసీదులు తీసుకోవాలని, ఎక్కడా లూజు విత్తనాలు కొనరాదని సూచించారు.

## పాఠ్యపుస్తకాలు పంపిణీ..



హెచ్‌ఎంలకు పాఠ్యపుస్తకాలను అందజేస్తున్న ఎంఈవో

కులకచర్ల, జూన్ 3: ప్రభుత్వం ద్వారా వచ్చిన పాఠ్యపుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు కులకచర్ల ఎంఈవో అబీబ్‌హైమద్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మండల విద్యావనరుల కేంద్రంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పాఠ్యపుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభానికి ముందుగానే పాఠశాలలకు పాఠ్యపుస్తకాలను అందిస్తున్నట్లు తెలిపారు. తరగతుల వారీగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పాఠ్యపుస్తకాలను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

## ఇంగ్లిష్‌లో ఎరువుల, విత్తనాల వివరాలు

**- అర్థం కాక రైతన్నల అయోమయం**



వికారాబాద్, జూన్ 3: ఎరువులు, విత్తనాల దుకాణాల ముందు ఏర్పాటు చేసిన బోర్డులు ఇంగ్లిష్‌లో ఉండటంతో రైతులు ఇబ్బందులు పడు తున్నారు. బోర్డుపై రాసినవి తమకు అర్థం కావడంలేదని వారు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. బోర్డుపై వివరాలు తెలుగులో రాస్తే బాగుంటుందని రైతులు అధికారులను కోరుతున్నారు.


విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న సత్యసాయి సేవాసంస్థ సభ్యులు

## ముగిసిన వేసవి శిక్షణా శిబిరం

ధారూరు, జూన్ 3: మండలంలోని కేరెళ్లి గ్రామంలో మే 1నుంచి 31వ తేదీ వరకు బాలవికాస్ విద్యార్థులకు ఉచిత వేసవి శిక్షణ శిబిరం నిర్వహించినట్లు సత్యసాయి సేవా సంస్థలు తెలంగాణ రాష్ట్ర బాల వికాస్ సమన్వయకర్త హరినాథ్‌రెడ్డి తెలిపారు. ఆదివారం రాత్రి ధారూరు మండలం కేరెళ్లి గ్రామంలో సత్యసాయి గ్రామీణ సార్వజనిక కేంద్రంలో బాలవికాస్ విద్యార్థులకు ఉచిత వేసవి శిక్షణ శిబిరం ముగింపు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులకు ఆర్ట్, క్రాఫ్ట్ డ్రాయింగ్, కరాటే, డ్యాన్స్, పెయింట్ ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వయించి, ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్ ఠాగూర్, తాం డూరు కన్వీనర్ వీరేశంగౌడ్, సత్యసాయి గ్రామీణ సార్వజనిక కేంద్రం కేరెళ్లి అధ్యక్షుడు రఘునందన్, ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌కుమార్, కేరెళ్లి కన్వీనర్ రామకృష్ణారెడ్డి, రంగాపూర్ వెంకట్‌రెడ్డి, ఆర్ట్, క్రాఫ్ట్ టీచర్ శ్రీకాంత్, డ్యాన్స్ టీచర్ సరస్వతి, సరోజ, కేరెళ్లి సాయి యువత సేవాదళ్ సభ్యులు, బాలవికాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# వీధుల్లో కుక్కల స్వైర విహారం

- రెండు రోజుల వ్యవధిలో తల్లి, కుమారుడిపై కుక్కల దాడి
- ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతున్న బాధితులు

తుర్కయాంజాల్, జూన్ 3: తుర్కయాంజాల్ మున్సిపాలిటీలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. 21వ వార్డు శ్రీరాంనగర్‌నగర్ కాలనీలో రెండు రోజుల వ్యవధిలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు కుక్కల దాడిలో గాయాల పాలయ్యారు. ఈ దాడిలో సుకునమ్మ అనే మహిళ ఆమె కుమారుడు తీవ్ర గాయాలపాలయ్యారు. వారు నారాయణగూడలోని ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతున్నారు.

**భయాందోళనలో ప్రజలు**

కుక్కల బెడద పెరగడంతో వాటి దాడులకు ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మున్సిపల్ అధికారులకు పలుమార్లు సమస్యను చెప్పినా ఎలాం టి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ ఉన్నతాధికారులు స్పందించి మున్సిపాలిటీలో కుక్కలను నివారించాలని స్థానికులు కోరుతున్నారు.


కుక్కల దాడిలో సుకునమ్మ చేతికి గాయం

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

బొంరాస్‌పేట, జూన్ 3 : మండలంలోని తుంకిమెట్ల గ్రామం పెట్రోల్ పంపు సమీపంలో గుర్తు తెలియని యాచకుడు ఆదివారం రాత్రి మృతిచెందాడని ఎస్సై అబ్దుల్ రవూఫ్ తెలిపారు. ఆకలి ఇతర కారణాలతో చనిపోయి ఉంటాడని, మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కొడంగల్‌కు తరలించి శవాన్ని మార్చురీలో భద్రపరిచామని తెలిపారు. మృతుని వివరాలు తెలిస్తే బొంరాస్‌పేట పోలీసులను సంప్రదించాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-327729-AII
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందజేస్తున్న సురక్ష సేవా సంఘం సభ్యులు

అబ్దుల్లాపూర్‌మెట్, జూన్ 3 : అబ్దుల్లాపూర్‌మెట్ మండలం ఇనాంగూడ వద్ద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కనక ప్రసాద్ కుటుంబానికి సురక్ష సేవా సంఘం రూ. 25వేల ఆర్థిక సాయం చేసింది. తూర్పుగోదావరి కొవ్వూరు నుంచి జీవనోపాధి కోసం హైదరాబాద్‌కు వలస వచ్చి ఇనాంగూడ గ్రామంలో కనక ప్రసాద్ భార్య ఇద్దరు పిల్లలతో నివాసం ఉంటున్నాడు. మే 30న రోడ్డు దాటుతుండగా ప్రమాదానికి గురైన కనక ప్రసాద్ ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో అంత్యక్రియలు జరిపించారు. సంఘ సభ్యులు, పాత్రికేయులు ఈ విషయాన్ని సురక్ష సేవా సంఘం దృష్టికి తీసుకురాగా, గ్రూపు సభ్యుల నుంచి విరాళాలు సేకరించి కొవ్వూరులో ఉంటున్న మృతుడి కుటుంబానికి సురక్ష సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొక్కెర గోపిశంకర్‌యాదవ్ ఆదేశాల మేరకు సురక్ష సేవా సంఘం రాజమండ్రి ప్రతినిధులు దుర్గాభవాని, నగేశ్, మణి రూ. 25వేల ఆర్థిక సాయం అందించారు. వారి వెంట సురక్ష సంఘం సభ్యులు ఉన్నారు.

# చైన్ స్నాచర్స్ రిమాండ్

5 తులాల బంగారం, 3 మొబైల్ ఫోన్లు, బైకు స్వాధీనం

మన్సూరాబాద్, జూన్ 3 : నాగోల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ నెల 1న జరిగిన చైన్‌స్నాచింగ్ కేసును పోలీసులు ఛేదించారు. కేసుతో ప్రమేయం ఉన్న ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి 5 తులాల బంగారు గొలుసు, 3 మొబైల్ ఫోన్లు, బైకు స్వాధీనం చేసుకున్నారు. నాగోల్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ పరశురాం వివరాలు వెల్లడించారు. ఎల్బీనగర్, ఎన్టీఆర్ నగర్‌కు చెందిన మునగాల శివారెడ్డి (28) వృత్తిరీత్యా క్యాబ్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. నల్గొండ జిల్లా, కనగల్ మండలం, బాబాసాహెబ్ గూడెంకు చెందిన సుంకిరెడ్డి శశిధర్‌రెడ్డి అలియాస్ శశిధర్ (30) కారు డ్రైవర్. నల్గొండ టౌన్, శ్రీనగర్‌కాలనీకి చెందిన దేవులపల్లి సాయికుమార్‌రెడ్డి (20) చదువుకుంటున్నాడు. శివారెడ్డి, శశిధర్‌రెడ్డి, సాయికుమార్‌రెడ్డి మిత్రులు. జల్సాలకు అలవాటు పడ్డారు. తమ కోరికలను తీర్చుకునేందుకు దొంగతనాలు చేయాలని పథకం వేసుకున్నారు. మునగాల శివారెడ్డి, శశిధర్‌రెడ్డి పాత నేరస్తులు. దొంగతనం చేసేందుకు మునగాల శివారెడ్డి సూత్రదారిగా వ్యవహరించాడు. ముగ్గురు ఎన్టీఆర్‌నగర్‌లోని శివారెడ్డి ఇంట్లో సమావేశమయ్యారు. నగర శివారు కాలనీల్లో ఒంటరిగా ఉండే మహిళల మెడలోని బంగారు ఆభరణాలను దొంగలించాలని పథకం వేసుకున్నారు.

ఇటీవల కాలంలో పలుమార్లు నగర శివారు ప్రాంతంలో రెక్కీ నిర్వహించారు. శివారెడ్డి ఇచ్చిన సూచనలతో చైన్‌స్నాచింగ్‌కు పాల్పడేందుకు బైకుపై శశిధర్‌రెడ్డి, సాయికుమార్‌రెడ్డి ఈనెల 1న అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, మర్రిపల్లి గ్రామానికి చేరుకున్నారు. గడ్డం కౌసల్య (86) అనే వృద్ధురాలు మర్రేడు చెట్టు వద్ద పూజలు నిర్వహిస్తుంది. అక్కడికి చేరుకున్న శశిధర్‌రెడ్డి, సాయికుమార్‌రెడ్డి అద్దెకు ఇండ్లు ఏమైనా దొరుకుతాయా అంటూ వృద్ధురాలిని అడిగారు. ఆమె సమాధానం చెప్పే లోపు బైకుపై వెనుక కూర్చున్న సాయికుమార్‌రెడ్డి కౌసల్య మెడలోని 5 తులాల బంగారు గొలుసును లాక్కొని అక్కడి నుంచి పరారయ్యారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న నాగోల్ పోలీసులు పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాలను పరిశీలించారు. సీసీటీవీ కెమెరాల్లో లభించిన ఆధారాలతో నిందితులపై నిఘాపెట్టారు.

నాగోల్‌లోని గౌరెల్లి క్రాస్ రోడ్డు వద్ద ఆదివారం సాయంత్రం నిందితులను అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా చైన్‌స్నాచింగ్ విషయం బయటపడింది. నిందితులు మునగాల శివారెడ్డి, సుంకిరెడ్డి శశిధర్‌రెడ్డి, దేవులపల్లి సాయికుమార్‌రెడ్డిని అరెస్టుచేసి పోలీసులు రిమాండ్‌కు తరలించారు. ఈ సమావేశంలో ఎస్సై శ్రీనివాస్ పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/శంకర్‌పల్లి, తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962